# రెడ్యానాయక్ వెంటే ఉంటాం..

- వస్రంతండా వాసుల మద్దతు
- కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే


ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను కలిసిన వస్రంతండా వాసులు

చిన్నగూడూరు, నవంబర్ 23: 'రెడ్యా' వెంటే ఉంటాం. నలభై ఏళ్లుగా కష్టమైనా.. సుఖమైనా.. రెడ్యా వెంటే నడిచాం. ఇప్పుడు కూడా ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు కోసం పనిచేస్తాం' అంటూ నర్సింహులపేట మండలం వస్రంతండా ఉపసర్పంచ్ గుగులోత్ రమేశ్ స్థానికులతో కలిసి గురువారం ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వ కంగా కలిశారు. తమ తాత, తండ్రి రెడ్యా కోసం పని చేశా రని, తాను కూడా అదేబాటలో నడుస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధిని చూసి నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ అమలు చేస్తున్న అభి వృద్ధి, సంక్షేమ పథకాలతో మూడోసారి తెలంగాణలో బీఆ ర్ఎస్ ప్రభుత్వం వస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీని యర్ నాయకుడు టేకుల యాదగిరిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సంజీవరెడ్డి, నాయకుడు వంశీ ఉన్నారు.

### ఎమ్మెల్యే రెడ్యా నాయక్ వాహనం తనిఖీ

డోర్నకల్ : ఎన్నికల కోడ్ దృష్ట్యా డోర్నకల్ ఎస్సీ, బీసీ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్ట్ వద్ద ఎమ్మెల్యే రెడ్యానాయక్ వాహనాన్ని గురువారం పోలీసులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై ఝాన్సీ, సిబ్బంది జావెద్ తదితరులు పాల్గొన్నారు.


రెడ్యా నాయక్ వాహనం తనిఖీ చేస్తున్న పోలీసులు


బీఆర్ఎస్‌లో చేరిన వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

## ఇంటింటా బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం

కొత్తగూడ, నవంబర్ 23 : బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. గురువారం వేలుబెల్లి, పొగుళ్లపల్లి, కొత్తపల్లి, గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కేసీఆర్ పథకాలను కాంగ్రెస్ కాపీ కొట్టి మ్యానిఫె స్టోను విడుదల చేసిందని విమర్శించారు. తెలంగాణ సాధించి బడుగు, బల హీన వర్గాలకు పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్న కేసీఆర్‌నే గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తగూడ గ్రామానికి చెందిన న్యూడెమోక్రసీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, బానోత్ వేణు, కంది అనిల్‌రెడ్డి, రమణారెడ్డి, భూపతి తిరుపతి, శ్యామల, సారంగపాణి, పూల యాదగిరి పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లు సీజ్

దంతాలపల్లి, నవంబర్ 23: మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై గురువారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేశ్‌బాబు మాట్లాడుతూ.. గ్రామంలో బెల్టు షాపులపై దాడులు చేశామని, యాదయ్య ఇంట్లో నిల్వ ఉంచిన రూ.4వేల విలువైన మద్యం బాటిళ్లను గుర్తించి సీజ్ చేశామన్నారు. నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అక్రమ కలప పట్టివేత

పలిమెల, నవంబర్ 23 : మండలంలోని లెంకలగడ్డ గోదావరి నది పరి వాహక ప్రాంతంలో టేకు కలప పట్టుకున్నట్లు రేంజ్ అధికారి వెంకటేశ్వర్ రావు వెల్లడించారు. గురువారం తమ సిబ్బందితో కలిసి లెంకలగడ్డ బీట్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రూ.80వేల విలువైన 5 టేకు దుంగ లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఆ కలపను మహదేవపూర్ టింబర్ డిపోకు తరలించినట్లు పేర్కొన్నారు. సెక్షన్ ఆఫీసర్ జలీంషా, బీట్ ఆఫీసర్లు అనిల్ కుమార్, నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి మరిపెడలో ఎమ్మెల్యే ప్రచారం

మరిపెడ, నవంబర్ 23: బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ శుక్రవారం తానంచర్ల నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించ నున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి గురువారం తెలిపారు. తానం చర్ల, మూలమర్రి తండా, వాల్యతండా, కొట్యా, అజ్మీరా, డీఎస్ఆర్ జెండాల తండా, బుర్హన్‌పురం, గుండెపూడి, గిరిపురం, ఎలమంచిలి తండా, అనే పురం, వెంకట్యాతండా, స్టేజీతండా గ్రామ పంచా యతీల్లో ఎమ్మెల్యే ప్రచారం కొనసాగుతుంద న్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, శ్రేణులు పాల్గొనా లని కోరారు.

## దంతాలపల్లిలో భారీ వర్షం

దంతాలపల్లి, నవంబర్ 23: మండల వ్యాప్తంగా గురువారం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి భారీ వర్షం కురిసింది. కోతకు సిద్ధంగా ఉన్న పొలాలు వర్షానికి దెబ్బతిన్నాయి. రాత్రి కురిసిన వర్షానికి రైతులు ఇబ్బందులు పడ్డారు. వాన నిలువునా ముంచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కేసముద్రంలో మోస్తరు..

కేసముద్రం : మండలంలో గురువారం మోస్తరు వర్షం కురిసింది. వరి పంట చేతికి అందివస్తున్న సమయంలో వర్షం పడడంతో రైతులు ఆందో ళన చెందుతున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

- డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి
- బోర్లగూడెంలో కార్డన్‌సెర్చ్

మహాముత్తారం, నవంబర్ 23 : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును విని యోగించుకోవాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి సూచించారు. గురు వారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు.అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాత వరణంలో జరుపుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టులకు సహ కరించకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ రంజిత్ రావు, ఎస్సైలు సుధాకర్, అభినవ్, ప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ తీస్తున్న అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది

## ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

చిన్నగూడూరు, నవంబర్ 23 :మండల కేంద్రంలో అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు గురువారం ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మహబూబ్‌అలీ, ఎంపీడీఓ శ్యాంసుందర్ మాట్లాడారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవా లన్నారు. మద్యం, డబ్బులాంటి ప్రలోభాలకు మోసపోకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పాపయ్య, సీసీలు, శ్రీరాములు, మల్లేశ్, ఎంపీఓ యాకయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కవిత, మహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సంఘం సభ్యులకు అంగీకార పత్రాన్ని అందజేస్తున్న అంజనీదేవి

## మృతదేహాలను స్వచ్ఛందంగా దానం చేయాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 23 : మెడికల్ విద్యార్థుల పరీక్షల కోసం అవసరమైన పార్థివ దేహాలను స్వచ్ఛందంగా దానం చేయాలని తెలం గాణ నేత్ర అవయవ దాతల అసోసియేషన్ జిల్లా కన్వీనర్ పర్కాల రవీం దర్ రెడ్డి కోరారు. గురువారం పట్టణ కేంద్రానికి చెందిన తాళ్లూరి అంజనీ దేవి తన మరణాంతరం తన మృత దేహాన్ని దానం చేసేందుకు అంగీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మృతి చెందిన తర్వాత దేహాన్ని పాతి పెట్టడం, కాల్చివేయడం వల్ల వల్ల ఎటువంటి ప్రయో జనం ఉండదన్నారు. వైద్య విద్యార్థుల పరీక్షల కోసం పార్థివ దేహాలను అందించడం మంచి దన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజు, రామకృష్ణ, సునీత తదితరులు పాల్గొన్నారు.


గోదావరికి హారతి ఇస్తున్న అర్చకులు

## గోదావరికి కార్తీక హారతి

### ఘనంగా నిర్వహించిన అర్చకులు, భక్తులు

కాళేశ్వరం, నవంబర్ 23 : ముక్తీశ్వర ఆలయం ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పంచ రత్నాల్లో భాగంగా మొదటి రోజు గురు వారం ఆలయం అధికారులు, పూజారులు గోదావరి మాతకు హారతి ఇచ్చారు. మంగళ వాయిద్యాలు, అర్చకుల వేద మంత్రాల నడుమ గోదా వరి మాతకు వాయనం ఇచ్చి, పూలు, పండ్లు, వస్త్రాలు, కుంకుమ, పసు పుతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు గోదావరి మాతకు దీపా లు వదిలారు. కార్యక్రమంలో ఈవో మహేశ్, పర్యవేక్షణ అధికారి శ్రీని వాస్, ధర్మకర్తలు అడప సమ్మయ్య, రాంరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అందేలా కృషి

వెంకటాపురం (నూగూరు) నవంబర్ 23 : ఏజె న్సీలో వాడ బలిజ కులస్తులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ పిట్ట లరవీందర్ హామీ ఇచ్చారు. మండలంలోని వీఆ ర్‌కే పురం గ్రామంలో గురువారం వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడ బలిజ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం వాడ బలిజ కుల స్తులు రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతూరి వెంకట్రావు, ఉపాధ్యక్షుడు గగ్గూరి రమణయ్య, రాష్ట్ర యువ నాయకులు డర్రా దామోదర్, నాయకులు గాంధీ, ఆనంద్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడి మృతి


వెంకటనారాయణ (ఫైల్)

గూడూరు, నవంబర్ 23 : రిటైర్డ్ ఉపాధ్యాయుడు కోతి వెంకటనారాయణ (83) గురువారం అనారో గ్యంతో మృతి చెందారు. వెంకటనారాయణ కొన్ని రోజుల క్రితం ఇంట్లో జారిపడి హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స తీసుకుంటూ గురువారం మృతి చెందారు. వెంకటనారాయణ గతంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్ర ప్రభుత్వంతో అవార్డు అందుకున్నా రు. వెంకటనా రాయణ మృతదేహం వద్ద ఆయన శిష్యులు నివాళులర్పించారు. వెంకట నారాయణకు భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు.

### గుండెపోటుతో రైతు..

బయ్యారం : మండల కేంద్రంలో గురువారం రైతు గుండెపోటుతో మృతి చెందాడు. రైతు ముల్కురి జనార్దన్ (65) గురువారం పొలానికి నీరు పారి స్తుండగా అక్కడే గుండెపోటు వచ్చి మృతి చెందాడు. మృతదేహం వద్ద స్థానికులు, బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీవో వెంకన్న

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

దంతాలపల్లి, నవంబర్ 23: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవా లని పీఏసీఎస్ సీవో తండా వెంకన్న అన్నారు. గురువారం మండలంలోని కుమ్మరికుంట్ల, గున్నె పల్లి, వేములపల్లి, రేపోణి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పారదర్శకంగా ప్రభుత్వం నిర్దేశించిన ధరలు ఏ గ్రేడ్ క్వింటాకు రూ. 2183, సీ గ్రేడ్ క్వింటాకు రూ. 2203కు కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొను గోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో ఏఈవో దీక్షితకుమార్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.